# ప్రసంగాన్ని సిద్ధం చేయడం: నీ తలంపులను పరిశోధన చేయడం

మన గత పాఠంలో, ప్రసంగాన్ని సిద్ధపరచేటప్పుడు తలంపును క్రమబద్ధంగా చేసికొనడాన్ని గూర్చి చర్చించాం. చెప్పబడిన ఉద్దేశంలోనికి క్రమబద్ధంగా తలంపును చేసికొన్నప్పుడు, నీ పాఠంతో నీవు ఏమి జరిగించాలను కొంటున్నావో నీకు తెలిసియుంటుంది. తరువాత మెట్టు నీ అంశానికి సంబంధించిన సమాచారాన్ని పోగుచేయడం. ప్రసంగాన్ని ప్రకటించడంలో నీ గురిని చేరడానికి లభ్యమయ్యే సమాచారాన్ని పరిశోధన చేసే పద్ధతియే సమాచారాన్ని సమకూర్చడమౌతుంది.

ఈ పరంపరలో చర్చింపబడిన మెట్లను ఉపయోగించి నీ పాఠాన్ని పెంపొందించుతూ నీ అభివృద్ధిని చెక్‌చేసికో: (1) తలంపును తెచ్చుకో; (2) తలంపును క్రమంగా నిలుపుకో; (3) తలంపును పరిశోధనచేయి.

## పరిశోధన ఎందుకు ప్రాముఖ్యమయ్యింది

ఒక అంశంమీద బాధ్యతాయుతంగా మాట్లాడడానికి సమాచారాన్ని సమకూర్చడం ప్రాముఖ్యం. నైతికంగాను, ఆత్మసంబంధంగాను, మానసిక జ్ఞానపరంగాను సిద్ధపడడం చేత మన అంశం మీద మాట్లాడడానికి హక్కును సంపాదించుకోవాలి. సరిగా సిద్ధపడని ప్రసంగీకుడు, యింతకు ముందే యితరులకు తెలియని సంగతులను ఎక్కువ కలిగియుండలేడు. మన ఉద్దేశమేమంటే – ఉపదేశించి కార్యం జరిగించేలా తలంపు పుట్టించడమే. మనం ఎరుగని దానిని ఉపదేశించలేం, మనము తలంపు కలిగియుండకుండ యితరులకు తలంపు కలిగించలేం. మన అంశాన్ని బాగుగా పరిశోధించే తలంపు మనం కలిగియుండ లేకపోయినట్టయితే, కార్యం జరిగించేలా యితరులకు తలంపు ఎలా కలిగించగలం?

అనేక మూలలనుండి సహాయపడగల సమాచారం రాగలదు. మన ఉద్దేశాలకొరకు, ఒక తలంపును క్రమబద్ధంగా చేసికొనడానికి రెండు రకాలైన పరిశోధన అవసరమైయుంటుంది. అంతరంగీకమైనది, బాహ్యమైనది. ఇందు ప్రతియొక్క దానిలో ఏమి యిమిడియుందో పరిశీలించుదాం.

## అంతరంగ పరిశోధన

నీలో ఉన్న సమాచారమంతటిని సమకూర్చడమే అంతరంగ పరిశోధన. నీవు గుర్తెరిగినదానికంటే ఎక్కువగా నీ అంశాన్ని గూర్చి ముందుగానే ఎరిగియున్నావ్. నీ మానసికమైన ఫైల్స్‌లోనుండి లాగి వ్రాసికో. నీవు ఎన్నుకున్న అంశంమీద నీవు జ్ఞాపకం చేసికోగలిగిన దానినంతటిని వ్రాయటంతో ఆరంభించు. నీ జ్ఞప్తియొక్క దూరమైన మూలలను సహితం వెదకడానికి తగినంత సమయాన్ని తీసికో నీ ప్రసంగం ఏకైకంగా నీదైయుండాలంటే, ఆ మార్గాల్లో యిది ఒకటైయుంటుంది. ఇంతకుముందు ఎవరో సిద్ధం చేసిన దానిని ప్రకటించడంగాక, నీ సొంత ఆలోచనలనే నీవు తెస్తూ ఉంటావు.

నీ సొంత ఆలోచనలను, నీ వ్యక్తిగతమైన అనుభవాలను వ్రాసిపెట్టు. "ఎక్కువ అర్థసహితంగా ప్రభురాత్రి భోజనాన్ని ఎలా తీసికోవాలి?" అనే దానిమీదనే నీవు యింకా పని చేస్తున్నావనుకుందాం, ఉదహరించడం కొరకు, మనగత పాఠంలో ఉన్న మాదిరిని తీసికో. ప్రభురాత్రి భోజనంలో పాలుపొందడంలో ఎక్కువ అర్థసహితమైన నీ అనుభవాన్ని గుర్తుచేసికో. అలాటి అర్థసహితమైన అనుభవాన్ని నీకు తెచ్చింది ఏదో దాన్ని వ్రాసి ఉంచుకో. ఆ అంశం మీద నీవు విన్న ఏ ప్రసంగం లేదా పాఠానైనా వివరించు. నీవు జ్ఞాపకం చేసికోగల దానంతటిని వ్రాసి పెట్టుకో. ఆ అంశం మీద యింతకు ముందే నీవెంత ఎరిగియున్నావో తెలిసికొనడానికి ఆశ్చర్యపడతావ్.

నీ లక్ష్యసాధనకు సరిపడునంత సమాచారం నీ యొద్ద యింతకుముందే ఉందనే ఆలోచనతో ఇక్కడ నీ పరిశోధనను నిలిపివేయాలనే శోధన నీకు రావచ్చు. అది నిజమే అయ్యుండవచ్చు, గాని నీవు యింతకు ముందు ఎరిగిన లేక జ్ఞప్తి తెచ్చుకోగల దానిని మించి నీ పరిశోధనగుండా కొంత నేర్చుకొన్నట్టయితే, నీ సొంత జ్ఞానము, గ్రహింపులనేవి అభివృద్ధి కానేరవు. మనం యితరులకు ఉపదేశించాలంటే, మనకు మనమే ఉపదేశించుకోవాలి. సరిపడునంత నీకు యింతకుముందే తెలుసునని ఎన్నడు (తలంచకు) ఊహించకు. నీవు ఎరిగిన దానిలోనుండి, నీ సొంత అనుభవాలలోనుండి సమాచారాన్ని నీవు వెలుపలికి లాగినావంటే, నీ వెలుపలనున్న సమాచారాన్ని సమకూర్చడానికి సమయమయ్యింది.

## బాహ్యమైన పరిశోధన

నీకు అవసరమైన సమాచారాన్ని పుస్తకములు, వార్తా పత్రికలు, మాస పత్రికలు, కరపత్రికలు, రిఫరెన్సు పుస్తకాలు, ప్రత్యేకంగా బైబిలునుండి నీవు సమకూర్చవచ్చు. క్రొత్త నిబంధన పేజీలను తిరగవేసికొంటూ వెళ్లడంతో ప్రారంభించు. నీవు పరశోధించుతున్న అంశానికి సంబంధించిన ప్రతి వచనాన్ని వ్రాసి ఉంచుకో. అధ్యాయాలు లేదా పేరగ్రాఫ్ హెడ్డింగులు

చదవడవం వలన దానికి సంబంధించిన లేఖన భాగాలను కొన్నిసార్లు కనుగొనవచ్చు. ఒకానొక అంశం మీద బైబిల్లో ఉన్న వచనాలన్నిటిని, నీకొక కంకార్డెన్సు ఉంటే చూడవచ్చు. కంకార్డెన్స్ నీకు అందుబాటులో లేనట్టయితే, నీ సొంత బైబిల్ రిఫరెన్స్ మెటీరియల్‌ను భద్రపరచుకోవలసి యుంటుంది. నీవు బైబిలును చదివేటప్పుడు నోట్‌బుక్, పెన్ను చేతిలో ఉంచుకో. నీకు యిష్టమైన అంశంమీద ఒక వచనాన్ని నీవు చదివేటప్పుడు, దానికి సంబంధించిన అంశం క్రింద నోట్‌బుక్‌లో ఆ వచనాన్ని వ్రాసికో. ఉదాహరణకు, నోట్‌బుక్‌లోని ఒక పేజీలో "బాప్తిస్మం," మరో పేజీలో "పరిశుద్ధాత్మ," యింకోపేజీలో "ప్రభు రాత్రి భోజనం," మరొక పేజీలో "విశ్వాసం" మొదలైన వాటిని వ్రాసికో. ఈ అంశాలను గూర్చి యింకా యితరమైన వాటిని గూర్చి వచనాలను కనుగొన్నప్పుడు దానికి సంబంధించిన పేజీలో వ్రాసి ఉంచుకో. ఆ కార్యక్రమంలో పేజీలను ఉంచుకొంటే, తేలికగా వాటిని కనుగొనవచ్చు. తరువాత నీవు ఈ అంశాలను చదివేటప్పుడు, ఆ పేజీకి, ఆ ప్రత్యేకమైన వచనానికి వెళ్లి అక్కడ సమాచారాన్ని తేలికగా కనుక్కోవచ్చు.

సంబంధించిన బైబిలు రిఫరెన్సులు నీవు కనుగొనగలవన్నీ ముగిసిన తరువాత, యితర పుస్తకాలలోను రచనలలోను సమాచారాన్ని కనుగొనడానికి వెదకు. నీవు సమకూర్చే సమాచారము బహుదీర్ఘకాలానికి చెందిందికావచ్చు, లేదా ఇటీవల వార్తాపత్రికలోని వ్యాసాలను నీవు ఉపయోగించవచ్చు. ఏది యెలాగున్నా, ఒక హెచ్చరికను గమనించాలి. ఇతర మనుష్యుల వద్దనుండి నీవు సమాచారాన్ని సమకూర్చినప్పుడు, వారు ఏమి చెప్పుతున్నారో ఎల్లవేళ్లలా జాగ్రత్తగా పరీక్షించు. నీ ప్రసంగంలో వాటిని ఉపయోగించక ముందు వారి (మాటలు) ప్రతిపాదనలు సత్యమైనవిగాను వారి ఉపదేశము లేఖనానుసారమైనదిగాను ఉందో లేదో భద్రంగా చూడు. వ్యాసం, కరపత్రిక, మాసపత్రిక మంచి మూలమైనట్టు నీవు నిర్ణయించుకున్న తోడనే, భవిషత్తులో రిఫరెన్స్‌కొరకు అంశక్రమం, అకారాది పట్టికల్లో దాచి ఉంచుకో. బైబిలు అంశాన్ని పరిశోధనచేసే భవిషత్తులో అమూల్యమైనదిగా రుజువౌతుంది. "ప్రభురాత్రి భోజనం" మీద నీకు ఒక సమాచారపు ఫైల్ ఉన్నట్టయితే, మరి ఎక్కువైన సమాచారం కొరకు ఆ మెటీరియల్‌ను నీవు చదువవచ్చు. నీ లక్ష్యసాధనకు సహాయపడే బహిరంగ పరిశోధనలోని ఏ సమాచారానైనా వ్రాసియుంచుకో.

బహిరంగ పరిశోధనలో వారి జ్ఞానాన్ని అనుభవాన్ని లాభంగా పొందేలా యితరులతో మాట్లడం కూడా చేర్చబడుతుంది. క్రైస్తవులు, సువార్తికులు, నీ సొంత కుటుంబ సభ్యులే కావచ్చు, లోతైన భావాలను నీకు యివ్వగలిగియుండవచ్చు, వ్యాపారపు నీతుల మీద నీవు ప్రసంగాన్ని తయారుచేయాలనుకొంటే, తన భావాలను తెలిసికోగలుగుటకు ఒక వ్యాపారితో నీవు మాట్లాడగోరవచ్చు. డ్రగ్ అబ్యూజ్‌నుగూర్చి నీవు చర్చించదలచుకొంటే, అలాటి డ్రగ్స్‌ను చికిత్సచేయడంలో అనుభవం గడించిన డాక్టర్లు నర్సులతో నీవు సంభాషించవచ్చు.

## అంత మెటీరియల్‌తో ఒకడు ఏమి చేస్తాడు?

తగిన పరిశోధన ఒక పాఠంలో నీవు ఉపయోగించగల దానికంటే ఎక్కువ విషయం ప్రతిఫలంగా యిస్తుంది. ఈ సందర్భంలో ఏ మెటీరియల్‌ను ప్రస్తుతం వాడాలి, దేన్ని

భవిష్యత్తుకొరకు ఫైల్‌చేసి ఉంచుకోవాలనేదాన్ని నిర్ణయించుకోవాలి. కొన్ని సార్లయితే, ఏమిచెప్పాలి అనేదానికంటే ఏమిచెప్పకూడదు అని నిర్ణయించడం అతి ప్రాముఖ్యమై యుంటుంది. ప్రసంగం చిన్నదయ్యేకొలది, ఏమి చెప్పకూడదో నిర్ణయించుకొనడానికి ఎక్కువ సమయం పడుతుంది. మన మెరిగినదంతా శ్రోతలకు చెప్పాలని మనం శోధింపబడతాం, కాని జనులను విసిగించడం లేదా వారు తీసికోగలదానికంటే ఎక్కువైన వర్తమానాన్ని యిచ్చి వారిని తికమక చేయడం అవివేకం.

## ముగింపు

వచ్చే పాఠంలో, నీ గమ్యాన్ని చేరుకోడానికిగాను నీ మెటీరియల్‌ను ఎలా ఆర్గనైజ్ చేయాలో నీవు నేర్చుకుంటావు. తగిన పరిశోధన నీకును నీ శ్రోతలకును మేలుకలిగించే పాఠాన్ని రూపొందించడానికి సహాయపడగలదు.